

# గ్రేటర్ హైదరాబాద్



## కొత్త పాఠశాల భవన నిర్మాణానికి విన్నపం



**రామచంద్రాపురం**

డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని ఐదుగుళ్ల పోచమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుని ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, మరమ్మతులు చేపట్టడంతో పాటు నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సమస్యపై ఇప్పటికే సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రం అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు లేఖ అందించడంతో పాటు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో అధికారులకు సహకరించండి

**- ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలి: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్**

**అమీన్‌పూర్ (ఉదయం):**



కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు.గురువారం అమీన్‌పూర్ పట్టణ బీజేపీ కన్వీనర్ ఆగరెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా బోగస్ ఓట్లు, అనర్హ ఓట్ల నమోదును గుర్తించి తొలగించేందుకు అధికారులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. అదే సమయంలో అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన దరఖాస్తులు పూర్తి చేయించేందుకు బీఎల్ఏ-2 కార్యకర్తలు ముందుండాలని సూచించారు.ర్తి ఇంటిని సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు వివరాలు తెలియజేయడంతో పాటు ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, అమీన్‌పూర్ పట్టణ కన్వీనర్ ఆగరెడ్డి, ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రమేష్ రెడ్డి, శ్రవణ్, గోపి, స్వప్న, మహేష్, కిరణ్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంసి లో రూ.3.40 కోట్ల చెల్లింపులపై ఏసీబీతో సమగ్ర విచారణ జరిపించాలి

**- ప్రజానాయకుడు ఆకుల సతీష్**

**బాచుపల్లి, జులై 9,(ఉదయం ప్రతినిధి ),**



నిజాంపేట్ కార్పొరేషన్ లో డంపింగ్ యార్డు నుంచి చెత్త తరలింపు పనులకు సంబంధించి జేఎంసీ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెల్లించాల్సిన రూ.3.40 కోట్ల చెల్లింపులు, ధీరజ్ కు చెందిన బినామి కంపెనీ (జెఎంసీ కన్స్ట్రక్షన్స్) అక్రమ చెల్లింపుల జరిగినట్లు ఆరోపణలు, అవకతవకలపై విచారణ అనంతరం సిఎంసి కమిషనర్ డీ ఈ ధీరజ్ ను(ఎస్ ఎన్ డి పి ) శేర్లింగంపల్లి సస్పెండ్ చేయడం స్వాగతించదగిన చర్య అని ఆకుల సతీష్ తెలిపారు. ఈ వ్యవహారంలో సహకరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సీ సత్యనారాయణ, చెక్కులు జారీ చేసిన మాజీ కమిషనర్ రామకృష్ణ, ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ, అకౌంటెంట్ మునీమ్‌లపై కూడా సమగ్ర విచారణ జరిపి అవసరమైతే వారిని సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై 12 062026న సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజా ధనానికి సంబంధించిన అవకతవకల్లో పాల్పడినట్లు ఆరోపణలు ఉన్న అధికారులపై కేవలం శాఖాపరమైన చర్యలకే పరిమితం కాకుండా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తో స్వతంత్ర విచారణ జరిపించాలని కోరారు. ఇలాంటి చర్యలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో అధికారులు అక్రమాలకు పాల్పడకుండా నిరోధించవచ్చని ఆకుల సతీష్ పేర్కొన్నారు.

## ఎస్ఐఅర్ కార్యక్రమాన్ని పరిశీలించిన బి అర్ ఎస్ నాయకులు

**దుండిగల్, జులై 9,(ఉదయం ప్రతినిధి ),**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామ వార్డ్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) కార్యక్రమాన్ని బిఅర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలను కలిసి కార్యక్రమం అమలుపై వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా తమ ఎస్ ఐ అర్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బి ఎల్ ఓ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన ఓటరికి సర్ ఫారాలు తప్పనిసరిగా అందేలా చూడాలని ఫారం నింపడంలో అవగాహన లేని వారికి బిఎల్ఓ లు ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేయాలని సూచించారు. ప్రతి ఓటరు సర్ ఫారాన్ని పూర్తి చేసి బి ఎల్ ఓ అందజేయాలని, లేనిపక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉందని సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి అర్ ఎస్ నాయకులు పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేఖర్ ముదిరాజ్, కటకం విరేష్, భౌరంపేట్ సర్ సూపర్వైజర్ గౌతమ్, బి ఎల్ ఓ లలిత బాయి, సరిత, రమ, నీరజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

**: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జులై 9,(ఉదయం ప్రతినిధి ),**

షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పివిప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, రెడ్డి, బట్ట పాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మదన్ గౌడ్, సదానందం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ గౌడ్, రాజు, వెంకన్న, నాయకులు కొండకల్ల శ్రీనివాస్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, షేక్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్కీ సంస్థకు కొనసాగుతున్న చెత్త తరలింపు



**జిన్నారం జులై 9(ఉదయం ప్రతినిధి)**

బొల్లారం డివిజన్ పరిధిలోని గాంధీనగర్ డంపింగ్ యార్డులో కొనసాగుతున్న చెత్త తరలింపు ప్రక్రియను అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ గురువారం పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నుంచి వాహనాల్లో చెత్త తరలింపును సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనుకున్న ఒప్పందం ప్రకారం రామ్కీ సంస్థకు చెత్తను తరలించాలన్నారు. స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా తరలింపు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని శానిటేషన్ సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ పారిశుధ్య కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

## ఏబివిపి78వ ఆవిర్భావ దినోత్సవం చేవెళ్లలో ఘనంగా జెండా ఆవిష్కరణ



**చేవెళ్ల,జూలై 09(ఉదయం)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి78వ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపాలిటీలోని గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ...1949జూలై 9న స్థాపించబడిన ఏబివిపి నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగి విద్యార్థి హక్కుల పరిరక్షణ, జాతీయతా భావ వికాసం, నాణ్యమైన విద్య, సమాజ సేవ వంటి అంశాల కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థి సమస్యల పరిష్కారంతో పాటు సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడంలో ఏబివిపి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.దేశ నిర్మాణంలో యువత ముఖ్యమైన పాత్ర పోషించాలని, విద్యార్థులు జాతీయ భావన, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, శ్రీశైలం, మల్లేష్, వివేకానంద, శివ, లోకేష్, యశ్వంత్, కార్తీక్, మణిదీప్, అనిల్, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందించిన హరీశ్‌రావు

**- ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల రాష్ట్రానికే ఆదర్శమని ప్రశంసలు**
**- వచ్చే ఏడాది టాప్-50 విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందిస్తానని హామీ**

**ఉదయం, సిద్దిపేట**



ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతుందని, సిద్దిపేటలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ఇందుకు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 31 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆయన గురువారం ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తన సొంత ఖర్చులతో ఐప్యాడ్‌లు అందజేశారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు, మరింత ఉన్నత లక్ష్యాలతో చదువుకునేలా ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల తన హృదయానికి అత్యంత దగ్గరైన పాఠశాల అని పేర్కొన్నారు. ఈ పాఠశాల రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రభుత్వ పాఠశాలగా నిలవడానికి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు రాజప్రభాకర్‌రెడ్డి కృషే ప్రధాన కారణమని కొనియాడారు. తెలంగాణలో అత్యధిక విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఇందిరానగర్ పాఠశాల రెండో స్థానంలో ఉందని, ప్రైవేట్ పాఠశాలలు, గురుకులాలు అధికంగా ఉన్న సిద్దిపేటలోనే జిల్లా పరిషత్ పాఠశాలకు 1,234 మంది విద్యార్థులు ఉండటం విశేషమన్నారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని ఈ పాఠశాల సంపాదించుకుందని, ప్రతి సంవత్సరం అడ్మిషన్ల కోసం భారీగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. అడ్మిషన్లలో ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనల ప్రకారమే సీట్లు కేటాయించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించినట్లు వెల్లడించారు. పాఠశాలకు మరిన్ని గదులు నిర్మించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈసారి టాప్ మార్కులు సాధించిన 31 మంది విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది అత్యుత్తమ ప్రతిభ కనబరిచే టాప్50 మంది విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందజేస్తానని ప్రకటించారు.ఈ ఐప్యాడ్‌లలో ఇంటర్నెట్ లేదా గేమ్స్ ఉండవని, కేవలం స్టడీ మెటీరియల్, ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించిన సమాచారం, జనరల్ నాలెడ్జ్ మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లు, టీవీలకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుకు అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు ఇదే నిబద్ధతతో పనిచేస్తూ పాఠశాల ఖ్యాతిని మరింత పెంచాలని హరీశ్‌రావు ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

## జహీరాబాద్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి

**కోహీర్ జులై 9 (ఉదయం ప్రతినిధి)**

జహీరాబాద్ నియోజకవర్గం లో (ESI) ఆసుపత్రి పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలనీ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ *మంత్రి శ్రీ వివేక్ వెంకట్ స్వామి కి ఈ రోజు వినతి పత్రాన్ని సమర్పించారు.అనేక కర్మాగారాలు మరియు వేలాది మంది కార్మికులతో జహీరాబాద్ ప్రాంతం వేగంగా పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడ కేవలం ఒక ఈఎస్ఐ డిస్పెన్సరీ మాత్రమే ఉన్నప్పటికీ, అది పని చేయని స్థితిలో ఉంది. దీనివల్ల కార్మికులు మరియు వారి కుటుంబాలు వైద్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పారిశ్రామిక కార్మికులు, వారి కుటుంబాలు మరియు నియోజకవర్గం, పరిసర ప్రాంతాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా జహీరాబాద్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

## నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుండి మొదటి పంట కు నీటిని విడుదల చేయాలి



**అయిజ జూలై 09(ఉదయం కరస్పాండెంట్)**

అయిజ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు గురువారం నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుండి మొదటి పంట (ఖరీఫ్) కు నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రైతులు మాట్లాడుతూ వర్షాలు లేక మేము వేసిన పంటలు ప్రత్తి, కందులు, మిరపపంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దాదాపు 15,000 ఎకరాల పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని, అంతేగాక ఈ సంవత్సరం వర్షాలు లేనందున నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుండి మొదటి పంట (ఖరీఫ్) కు నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రత్తి పంటలు ఎండిపోవడమే కాకుండా చాలా ఇబ్బందికరంగా మారిందని, కాబట్టి పై విషయాలన్నింటిని పరిశీలించి నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుండి మా గ్రామాలకు ఒక తడికి నీటిని కాలువ ద్వారా వదలాలని కోరారు. కావున సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి మా గ్రామాల రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి ఇరిగేషన్ ఎస్ఈతో మాట్లాడి తక్షణమే రైతులకు నీటి వదిలే విషయమై, సమస్య త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈని రైతుల దగ్గరికి వెళ్లి పంటలు ఎండిపోకుండా ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి ఖరీఫ్ పంటకు నీరు విడుదల చేయుటకు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల రైతులు, మాల మల్లికార్జున్, బోయ లక్ష్మన్న, ఉప్పరి బసవరాజు, ఉప్పరి నారాయణ, నరసింహులు, రవింద్ర గౌడు, కే జయరామ్, అంజనేయులు, తదితరులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీకి పటాన్‌చెరులో ఘన స్వాగతం



**పటాన్‌చెరు (ఉదయం):**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల మహాసభకు హాజరయ్యేందుకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీకి పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు.ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో పెద్ద ఎత్తున చేరుకున్న విలేకరులు టపాసులు కాల్చి, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో రాష్ట్ర అధ్యక్షుడికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే సంఘం ప్రధాన లక్ష్యమని, మీడియా ప్రతినిధుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. వృత్తి నైపుణ్యంతో పాటు విలేకరుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి జర్నలిస్టు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీనాథ్, నరసింహ, అభినయ్, చంద్రశేఖర్, ప్రశాంత్ కుమార్, రాజ్ కుమార్‌తో పాటు పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన పెద్ద సంఖ్యలో విలేకరులు పాల్గొన్నారు.

## తిమ్మక్క చెరువుకు సరికొత్త వైభవం..

**- రూ.4.45 కోట్లతో సుందరీకరణ పనులు..**
**- హెచ్ఎండిఏ–సీఎస్ఆర్ నిధులతో బతుకమ్మ ఘాట్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, హరితవనంతో పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దనున్నాం**
**- ప్రజల ఆరోగ్యం.. పర్యావరణ పరిరక్షణే లక్ష్యం..**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు (ఉదయం):**



పటాన్చెరు పట్టణానికి మరో ఆణిముత్యంగా తిమ్మక్క చెరువు రూపుదిద్దుకోనుంది. రూ.4.45 కోట్ల వ్యయంతో చేపట్టిన సుందరీకరణ పనులు పూర్తయిన తర్వాత ఈ చెరువు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార కేంద్రంగా, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలవనుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం ఉదయం వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులతో కలిసి తిమ్మక్క చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతపై ఆరా తీస్తూ..ప్రతి నిర్మాణం అత్యుత్తమ ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని పరిసరాలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గంలోని చెరువులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా తిమ్మక్క చెరువును అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు.చెరువు అభివృద్ధికి హెచ్ఎండిఏ నుంచి రూ.3.05 కోట్లు, ఏపీఆర్ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.1.40 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే వాకింగ్ ట్రాక్ నిర్మాణం తుది దశకు చేరుకుందని, త్వరలోనే బతుకమ్మ ఘాట్, ఓపెన్ జిమ్, ఆకర్షణీయమైన స్వాగత తోరణాలు, విశ్రాంతి బెంచీలు, చిన్నారుల ఆట స్థలం, అందమైన ల్యాండ్‌స్కేపింగ్, హరిత వనం అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని వివరించారు.అంతేకాకుండా రూ.30 లక్షల వ్యయంతో చెరువు చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు పూర్తయిందని తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత తిమ్మక్క చెరువు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు విహారానికి వచ్చే వారికి అత్యంత అనువైన ప్రదేశంగా మారుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా సాకి చెరువు, తిమ్మక్క చెరువులను పటాన్చెరు పట్టణానికి శోభాయమానమైన గుర్తింపుగా తీర్చిదిద్ది, ప్రజలు గర్వపడే ప్రజా ఆస్తులుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండిఏ డిఈ రామారావు, ఏపీఆర్ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, రాజు, ధనరాజ్ గౌడ్, బోజయ్య, షకీల్, పట్టణ పుర ప్రముఖులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అగ్రగామి పారిశ్రామిక రాష్ట్రం తెలంగాణ

**రంగారెడ్డి జిల్లా.**

తెలంగాణను దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లో ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ ఏర్పాటు చేసిన అత్యాధునిక సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం యూనిట్‌లోని వివిధ ఉత్పత్తి విభాగాలను పరిశీలించి తయారీ ప్రక్రియను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణను దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. "తెలంగాణ రైజింగ్-2047" విజన్‌తో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పునరుత్పాదక ఇంధన రంగానికి డిమాండ్ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, నూతన ఇంధన విధానం, ఓపెన్ యాక్సెస్ విధానం, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, సబ్సిడీల అమలు ద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని మంత్రి వెల్లడించారు.


### డాక్యుమెంటు పోయింది

కట్ట కమలాకర్ తండ్రి చంద్రయ్య గ్రామం తుమ్మబావిగూడెం మునిపంపుల మండలం రామన్నపేట జిల్లా యాదాద్రి భువనగిరి నా పేరు కట్ట కమలాకర్ తండ్రి చంద్రయ్య కు సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ తో0130050459 ఖాతా నెంబర్ 1019 మరియు దానికి సంబంధించిన పట్టా పాస్ బుక్కు మునిపంపుల గ్రామపంచాయతీ వద్ద బైక్ పై పోతుండగా పోయినాయి దొరికిన వారు సంప్రదించవలసిన నెంబరు 9885193627



**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B NAGAR**
**O.S. No.488 of 2026**

***Between:***
1. Smt. B. Nirmala
2. Smt. G.B.V.S. Aishwarya
3. Sri. G.B.V. Sai Krishna

.... **Plaintiffs**

**AND**

1) The Tahsildar, Saroonagar Mandal, Ranga Reddy District,
2) All Concerned

.... **Defendants**

To
All Concerned
Please take notice that the above named Plaintiffs have filed the above said O.S. No.488 of 2026 against the Defendants for declaring the Plaintiffs as legal heirs of Late Shri G.K. Banu Moorthy who died on 03.11.2016. If any person(s) having any objection or claim in respect of the above said Suit Claim may appear before the Hon'ble Court on 27.07.2026 at 10:30 A.M by person or through an Advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

***(BY ORDER OF THE COURT)***

Sd/-
**M. AMARENDER REDDY**
**K. GURUNATHAM**
**K. ARAVIND REDDY**
**ADVOCATE**
**COUNSEL FOR PLAINTIFFS**
**Ph.No.9246507449**

